## వయనాడ్ బాధితులకు రూ.1.15 లక్షల విరాళం



2

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

గురువారం 22, ఆగష్టు 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# వారివి వెర్రి కూతలు.. మావి అభివృద్ధి బాటలు

- మంత్రి పొంగులేటి
- మంత్రి పొంగులేటి సేవాభావం అభినందనీయం: ఎంపీ రఘురాం రెడ్డి




ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రధాన ప్రతిపక్షం, దానికి తోడైన మరో విపక్షం వెర్రి కూతలు కూస్తున్నా యని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మిగతా 2లో..

## ఇంతింతై భద్రకాళి...!

- సాధారణ కార్యకర్త నుంచి మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్థాయికి ...!
- పొంగులేటి విధేయురాలిగా మద్దులపల్లి మార్కెట్ కమిటీలో చోటు దక్కనుందని ప్రచారం

3



## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



2



5

ఋణమాఫి కాని రైతులకు వెంటనే ఆంక్షలు లేకుండా ఋణమాఫి చేయాలి

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

## ప్రశాంతతకు నిలయంగా భక్త రామదాసు ధ్యాన మందిరం



4

# వారివి వెర్రి కూతలు.. మావి అభివృద్ధి బాటలు

(మొదటిపేజీ తరువాయి..)

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. బుధవారం రైట్ ఛాయిస్ ఆధ్వర్యంలో రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పొంగులేటి శీనన్న ఉచిత కోచింగ్ క్యాంపును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి మంత్రి పొంగులేటి ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా వందలాదిగా హాజరైన నిరుద్యోగ అభ్యర్థులను, పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజలు మార్పు కోరుకుని రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యానికి పట్టం కట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము చేసుకోమని తెలిపారు. మేం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 31వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. 45 రోజుల్లోనే టీఎస్ పీఎస్సీని ప్రక్షాళన చేశామని, పేపర్ లీకేజీలు లేకుండా నిరుద్యోగుల నమ్మకొన్ని పొందామని అన్నారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీని రూ.31వేల కోట్లతో అమలు చేస్తున్నామని తెలిపారు.

**నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉంది..**

ఈ ప్రభుత్వానికి పేదలు, నిరుద్యోగుల పట్ల చిత్తశుద్ధి ఉందని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పోటీ పరీక్షలను రద్దు చేయించి నిరుద్యోగులను రెచ్చగొట్టాలని బీఆర్ఎస్ వారు, వారి తొత్తు పార్టీ చూస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల కోసమే పనిచేస్తుందని అన్నారు.

**జిల్లాలో త్వరలోనే స్కిల్ డెవలప్మెంట్ బ్రాంచ్ ఏర్పాటు చేయిస్తా**

నిరుద్యోగుల భవితవ్యానికి భరోసాకల్పించేలా హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకంగా స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ను ప్రారంభించు కున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు మరో వంద మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతారని అన్నారు. త్వరలోనే జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ బ్రాంచ్ ను ఏర్పాటు చేస్తానని ప్రకటించారు.

**నిరుద్యోగులను తీర్చిదిద్దడంలో మెండెం కిరణ్ మేటి..**

2016 నుంచి రైట్ చాయిస్ అధినేత మెండెం కిరణ్ తనకు తెలుసని రాష్ట్ర రెవెన్యూ ముంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. గతంలో నిరుద్యోగుల కోసం పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ సెంటర్ను పెట్టగా.. కిరణ్ పర్యవేక్షణలో 300 మందికి ఉద్యోగాలు వచ్చేలా తీర్చిదిద్దారని కొనియాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం తిరిగి గ్రూప్ పరీక్షలు, ఎస్సై, కానిస్టేబుల్ పోటీ పరీక్షల కోసం ఉచితంగా శిక్షణ నిర్వహించ బోతుండడం ఆనందంగా ఉందని తెలిపారు. అందరూ కష్టపడి చదివి, శిక్షణను విజయవ ంతంగా పూర్తి చేసుకుని, ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు నుంచి పేరు తీసుకురావాలని కోరారు.

**మంత్రి పొంగులేటి సేవాభావం గ్రేట్: ఎంపీ రఘురాం రెడ్డి**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నిరంతరం ప్రజలతో మమేకమవుతూ ముందుకు సాగుతుంటారని, అందరి బాగోగులు తెలుసుకుంటూ ప్రజా సేవ చేస్తారని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. రాజకీయాల్లో ఇలాంటి వ్యక్తి ఉండడం అరుదని కొనియాడారు. తన విజయంలో ఆయన పాత్ర కీలకమని గుర్తు చేశారు. ఓ ఎంపీగా జిల్లాలోని నిరుద్యోగుల బాగుకు తప్పకుండా సహకారం అందిస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో.. రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, తుళ్లూరి బ్రహ్మయ్య, ప్రొఫెసర్ చింతా గణేష్, జ్యోతి రెడ్డి, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ ముండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు మద్ది మల్లారెడ్డి, కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, భద్రకాళి, హారికా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## వయినాడ్ బాధితులకు రూ.1.15 లక్షల విరాళం




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన కేరళ రాష్ట్రం వయినాడ్ బాధితులకు సిపిఐ జిల్లా సమితి విరాళాల ద్వారా సేకరించిన మొత్తాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శికి అందజేశారు. జిల్లాలో వివిధ కేంద్రాల నుండి సేకరించిన మొత్తాన్ని చెక్కు రూపంలో బుధవారం అందజేశారు. రూ.1,15,578 చెక్కును జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కూనంనేని సాంబశివరావుకు అందజేశారు. సత్తుపల్లి నుంచి సేకరించిన రూ.11,250, కూసుమంచి నుంచి సేకరించిన రూ.7వేలు, ఖమ్మంజిల్లా నుంచి సేకరించిన రూ.97,320 లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, పలువురు జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** బుధవారం ప్రభుత్వ పాఠశాల భోజనం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామ జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాఠశాలలో మౌళిక సదుపాయాలు, విద్యా బోధన ఎలా ఉంది అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్య కు ప్రాధాన్యత నిచ్చి, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం తో అటు పాఠశాలల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. చదువుతోనే సమాజంలో ఉన్నత స్థానం లభిస్తుందని, గొప్ప లక్ష్యం ఏర్పరచుకొని, ఏకాగ్రత, పట్టుదల తో లక్ష్య సాధన చేయాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు ప్రతి బుధవారం ప్రభుత్వ పాఠశాల భోజనం కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో భోజనం చేసి, భోజనం నాణ్యత, పాఠశాల సమస్యలు, సౌకర్యాలపై నివేదిక సమర్పిస్తున్నట్లు కలెక్టర్ అన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్:** అక్రమంగా నిలువ ఉంచి తరలించేందుకు సిద్ధంగా ఉన్న 90 క్వింటాళ్ల పిడిఎస్ రేషన్ బియ్యాన్ని పక్కా సమాచారంతో తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ తన సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని పిండిప్రోలు గ్రామంలోని ఓ వెంచర్లో ఏపీ 39 టిజె 5999 గల వాహనంలో 150 బస్తాలు,ఏపీ 24 టిసి 1442 వాహనంలో 30 బస్తాల రేషన్ బియ్యాన్ని డంప్ చేసి బుధవారం తెల్లవారు జామున ఉదయం నాలుగు గంటలకు తరలిస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు. పట్టుబడిన రేషన్ బియ్యాన్ని సరిహద్దు రాష్ట్రమైన ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు. బియ్యాన్ని తరలిస్తున్న మడికంటి రాము (పిండిప్రోలు), చేబ్రోలు వాసి కోటపల్లి మణికంఠ,ఖమ్మం కాల్వ ఒడ్డు వాసి నేరెళ్ల గిరి, రూరల్ మండలంలోని ముత్తగూడెం రేషన్ డీలర్ తిప్పారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,ఆంధ్రాకు చెందిన బియ్యం వ్యాపారస్తుడు శ్రీనివాస్ రెడ్డి తో సహా వాహనాలపై పై కేసు నమోదు చేశామని ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాఘవయ్య సిబ్బంది లుణావత్ వెంకటేశ్వర్లు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

### మధిరలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక కమిటీ, మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టిన భారత బంద్ లో భాగంగా బుధవారం మధిర వైయస్సార్ చౌరస్తా వద్ద మాల మహానాడు నాయకులు రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు వేల్పుల శివ, నీలం రమేష్, బల్లి విజయకుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను రద్దు చేయాలని కుట్ర చేస్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు పునర్ పరిశీలన చేయాలన్నారు. దేశంలో చాలా రాష్ట్రాలు వర్గీకరణకు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. అనంతరం మాల మహానాడు నాయకులు మోటార్ సైకిల్లపై ర్యాలీగా వెళ్లి విద్యా సంస్థలను ప్రభుత్వ కార్యాలయాలను మూపించారు. మధిర ఆర్టీసీ డిపో నుండి బస్సులు బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బందెల ముత్తయ్య, రామాల ప్రకాష్, తుమ్మల జీవన్ కుమార్, రామాల సురేష్, కంచె రమేష్, రాజశేఖర్, మేడేపల్లి తంబి కుమార్, బుర్రి నాగరాజు, వేల్పుల శ్రీను, అబ్బూరి కిరణ్, మాల జర్నలిస్టుల సంఘం నాయకులు కటికల శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### షరతులు లేని రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ధర్నా



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** తెలంగాణ రైతులకు షరతులు లేని రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినత పత్రాన్ని దుమ్ముగూడెం మండల తహసిల్దర్ కి అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం దుమ్ముగూడెం మండల అధ్యక్షులు బొల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కొడాలి లోకేష్ బాబు మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పిన విధంగా రైతుల అందరికీ షరతులు లేని రుణమాఫీ చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాలలో రైతులకు పట్టా పాస్ బుక్స్ లేనందున, అసైన్మెంట్ భూములలో పొజిషన్లో ఉన్నందున అడంగల్ పహాని మీద రుణాలు తీసుకున్నవారు ఉన్నారని, వారికి కూడా రుణమాఫీ వర్తింపజేసి కొత్త రుణాలు ఇవ్వాలని కోరారు. రెండు లక్షల పైన ఉన్న రైతులను డబ్బులు ఇప్పుడు కట్టమని కోరకుండా రుణమాఫీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోగిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచి వంశీకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్మం చంద్రయ్య, రైతు సంఘం సీనియర్ నాయకులు ఎలమంచి శీను బాబు, బొల్లి సాయిబాబు, సమ్మక్క, కాక కామయ్య, కాక కృష్ణ, యాస శ్రీనివాసరెడ్డి, తెల్లం ధర్మయ్య, ఆతుకూరు రమణయ్య, బుసుపుడి వాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంతింతై భద్రకాళి...!

- **సాధారణ కార్యకర్త నుంచి మార్కెట్ కమిటీ డైరెక్టర్ స్థాయికి ...!**
- **పొంగులేటి విధేయురాలిగా మద్దులపల్లి మార్కెట్ కమిటీలో చోటు దక్కనుందని ప్రచారం**





**వనం నాగయ్య, కెరటం న్యూస్**

ఆమెకు చిన్నప్పటి నుంచే రాజకీయాలపై మక్కువ ఎక్కువ.... రాజకీయాల్లో రాణించాలనే తపనతో ఇరవై ఏళ్ల క్రితమే ప్రత్యక్ష రాజకీయాల్లో కార్యకర్తగా అడుగుపెట్టింది. సర్పంచ్‌గా పోటీ చేసి పరాభవం పొందినప్పటికీ వెనకడుగువేయకుండా ఆమె ఉంటున్న గ్రామంలో ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందడంలో కీలక పాత్ర పోషిస్తూ ముందుకు సాగుతుంది. ఈ క్రమంలో గత ప్రభుత్వంలో రైతు సమన్వయ కమిటీలో చోటు దక్కించుకుంది. అనివార్యకారణాల రీత్యా తన అభిమాన నాయకుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ గూటికి రావడంతో ఆమె కూడా ఆ పార్టీకి తన పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకుంది. ఆమె ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామానికి చెందిన కర్లపూడి భద్రకాళి.

**సాధారణ కార్యకర్త స్థాయి నుంచి....!**

సాధారణ కార్యకర్తగా రాజకీయాల్లో అడుగుపెట్టిన ఆమె ఇప్పుడు పాలేరు నియోజకవర్గంలో కీలకమైన మద్దులపల్లి మార్కెట్ కమిటీలో చోటు దక్కించుకునే స్థాయికి ఎదిగింది. గత పదేళ్లుగా పొంగులేటి అడుగుజాడల్లో నడుస్తూ అతనికి విధేయురాలిగా ఉంటూ వస్తుంది. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో తన గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి మంచి మెజారిటీ వచ్చేలా కృషి చేయడమే కాకుండా పొంగులేటి కుటుంబ సభ్యులతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ గెలుపు కోరుతూ ప్రచారం చేసింది. వీటన్నింటిని గుర్తించిన మంత్రి రెండు మూడు రోజుల్లో ప్రకటించనున్న మార్కెట్ కమిటీల్లో మహిళా కోటాలో డైరెక్టర్ గా భద్రకాళికి చోటు కల్పించాలని నిర్ణయించినట్లు ప్రచారం సాగుతుంది. పొంగులేటి శీనన్నను నమ్ముకున్న వారికి గౌరవంతో పాటు ఉన్నత పదవులు దక్కుతాయని భద్రకాళి చెబుతుంది. పదవి వచ్చినా రాకున్నా తన పయనం పొంగులేటి శీనన్నతోనే సాగుతుందని స్పష్టం చేసింది.

### ఆదివాసి ఉపాధ్యాయ సమస్యలపై ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంకి ఏటిఏ వినతి పత్రం

**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** ఆదివాసి టీచర్స్ అసోసియేషన్(ఏటిఏ) తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ని హైదరాబాదులో కలిసి ఏజెన్సీ ప్రాంత సమస్యలు ఏజెన్సీ ప్రాంత ఆదివాసి ఉద్యోగుల వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా ప్రొఫెసర్ కోదండరామ్‌కి, ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసులు ఎదుర్కొంటున్న అభివృద్ధి సమస్యలపై, ఏజెన్సీ ప్రాంతం లో షెడ్యూల్ ట్రైబల్స్‌కి స్థానిక ఉద్యోగులతో నియమకాలు చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం రూపొందించుటకు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని, గిరిజన సంక్షేమ శాఖలో భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల అఫ్ గ్రేడేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, భద్రాచలం బీఈడీ కళాశాలలో



శాశ్వత అధ్యాపక పోస్టులను మంజూరు చేయాలని, అప్గ్రేడ్ అయిన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల, బోధనేతర సిబ్బంది పోస్టులను మంజూరు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలల డైట్ పెండింగ్ బిల్లులను క్లియర్ చేయించాలని వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేశారు. తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార అయ్యేలా కృషి చేస్తానని ఆయన తనను కలిసిన నాయకులకు హామీ ఇచ్చినారు. ఈ సందర్భంగా ఇటీవల ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసి పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆయనకు హైదరాబాదులో పుష్పగుచ్ఛం ఇచ్చి సాల్వాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పూణెం శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీమల సత్యం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ముడిగ సమ్మయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. సత్యనారాయణ , దనసరి రాజేష్, వి.ఆదినారయణ, కె.బక్కయ్య, కె.సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతతకు నిలయంగా భక్త రామదాసు ధ్యాన మందిరం

- ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేస్తాం
- రామదాసు ధ్యాన మందిర ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి
- పాత జ్ఞాపకాలను పదిలం చేయడం సంతోషకరం: ఎంపీ రఘురాం రెడ్డి





నేలకొండపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి: శ్రీ సీతారాముల వారి జీవిత విశేషాలు, భక్త రామదాసు భక్తిని కళ్ళకు కట్టినట్లు కుడ్య చిత్రాలతో కూడిన భక్త రామదాసు ధ్యాన మందిరం ప్రశాంతతకు నిలయంగా ఉందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ.3 కోట్ల వ్యయంతో భక్త రామదాసు జన్మస్థలం నేలకొండపల్లిలో నిర్మించిన ధ్యాన మందిరాన్ని మంత్రి పొంగులేటి ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలల సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించి, ధ్యాన మందిరంలోని నిర్మాణ శైలిని ఆసక్తిగా పరిశీలించారు. కొన్ని శతాబ్దాల కిందట భక్త రామదాసు జీవించిన గృహంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాములోరి మీద ఉన్న అపారమైన దైవ భక్తితో భద్రాచలంలో దేవాలయాన్ని కట్టించారని.. అంతటి మహా భక్తుని ఆడిటోరియం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. భక్త రామదాసు నిర్వాహక కమిటీ బాధ్యుల సూచన మేరకు..ఈ ఆడిటోరియం చుట్టూ ప్రహరీ నిర్మిస్తామని అభయమిచ్చారు. నేలకొండపల్లిని పర్యాటక కేంద్రంగా మార్చేందుకు ఇక్కడ బౌద్ధ స్థూపాన్ని అభివృద్ధి చేస్తామని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు వచ్చేలా చూస్తామని తెలిపారు. మార్పు రావాలని ప్రజలు ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని, వారి సంక్షేమమే తమ లక్ష్యం అని అన్నారు. రాములోరి కోసం భక్తరామదాసు ఎన్ని ఇబ్బందులు పడ్డారో తెలుసనీ..ఎన్ని అవాంతరాలు ఎదురైనా.. అన్ని వర్గాల సంక్షేమం కోసం తాము నిరంతరం పనిచేస్తామని ప్రకటించారు.

**ఇది చాలా శుభ పరిణామం..: ఖమ్మం ఎంపీ**

శతాబ్దాల కిందట భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి దేవస్థానాన్ని కట్టించిన భక్త రామదాసు పేరిట ధ్యాన మందిరాన్ని నిర్మించడం ఎంతో శుభ పరిణామం అని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. భవిష్యత్తులో ఇక్కడ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** హామీల మేరకు మూడు దఫాలలో రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన సందర్భంగా దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రుల చిత్రపటాలకు రైతులు ఘనంగా చేశారు వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఈ ప్రభుత్వము ప్రజా ప్రభుత్వమని ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతుందని అందులో భాగంగానే రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరిగిందని అన్నారు. చిన్నచిన్న సాంకేతిక లోపాలు దొర్లటం వల్ల ఎవరికైనా రైతుకి రుణమాఫీ జరగకపోతే దాని పరిష్కారం చేయుట కొరకు ప్రత్యేకమైన నోడల్ అధికారులను నియమించి పరిష్కార దిశగా ఈ ప్రజా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని ఏ రైతు ఏ రకమైన ఇబ్బందులకు గురికావలసిన అవసరం లేదని విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు లంక శ్రీనివాసరావు (అబ్బులు) కుంజ శ్రీనివాస్ రావు భద్రాచలం సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకటరమణారెడ్డి మండల యువజన అధ్యక్షులు కోడి చంటి మండల సేవాదళ్ అధ్యక్షులు కొమ్ము రంజిత్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు శిల్ప అప్పల రెడ్డి గడ్డం బాలాజీ తెల్ల శేఖర్ డింగి సందీప్ రెడ్డి లంక రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ 2లక్షల రుణమాఫీ చేయాలి

- బిజెపి పార్టీ నాయకులు డిమాండ్..



కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి: గార్ల మండల కేంద్రములో మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రైతులందరికీ 2లక్షల రైతు రుణమాఫీ చేయాలని బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు శ్రీనివాసరావు రాష్ట్ర మైనార్టీ మోర్చ కార్యదర్శి విమల్ కుమార్ జైన్ మరియు జిల్లా మహిళ మోర్చ అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం సుమారుగా 58.33 లక్షల రైతులు ఉంటే అందులో 22 లక్షల మంది రైతులకు మాత్రమే రైతు ఋణమాఫీ చేసిందని , మిగిలిన 36 లక్షల మంది రైతులకు రైతు ఋణమాఫీ ఎగనామం పెట్టిందని విమర్శించారు.రుణమాఫీ చేసిన 22 లక్షల మంది రైతులకు కూడా వడ్డీ కట్టకుండా రైతులతోనే కట్టించిందని విమర్శించారు ఇంకా కొందరు బ్యాంకర్లు వడ్డీ కట్టితేనే రైతు ఋణమాఫీ వర్తిస్తుంది అని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పటం జరిగిందని ఎమ్మెల్యేలకు రుణమాఫీ చేసిన కాంగ్రెస్ పార్టీ రైతులకు మాత్రం తెల్ల రేషన్ కార్డు నిబంధనల పేరుతో రైతు ఋణమాఫీ చేయటం లేదని విమర్శించారు ఎమ్మెల్యేలకు లేని నిబంధనలు దేశానికి అన్నం పెట్టే రైతులకు ఎందుకని విమర్శించారు. రాష్ట్రంలో 60 % రైతులకు రుణమాఫీ కాక, రైతు బరోసా లేక రైతులు అప్పుల కోసం వడ్డీ వ్యాపారుల చుట్టు తిరుగుతు అప్పుల పాలు అవుతున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తక్షణమే రైతు రుణమాఫీ కాని రైతులకు రుణమాఫీ చేసి ,వెంటనే రైతు బరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గార్ల మండల అధ్యక్షులు జంపాల శ్రీను,మండల జనరల్ సెక్రటరీ దేవా, రాంబాబు,వెంకన్న వీరన్న తదితరులు పాల్గొన్నారు...

## ఉత్తమ సేవా పురస్కారాన్ని ఎంపికైన మండల వ్యవసాయ అధికారి



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి :** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అత్యుత్తమ సేవ పునస్కరాలలో భాగంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ చేతులు మీదగా బెస్ట్ వ్యవసాయా అధికారి అవార్డు అందుకున్న మధిర మండల వ్యవసాయ అధికారి డీఎంకే శ్రీనివాసరావు. అనంతరం మధిర డివిజన్ ఏడిఏ కొంగర వెంకటేశ్వరరావు, ఏవోలు,ఏఈవోలు లు శుభాకాంక్షలు తెలియజేసారు.

## కీర్తిశేషులు పందుల సీతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** గార్ల మండల కేంద్రంలోని పుట్టకోట బజారులోని మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముదిరాజ్ సంఘం మండల నాయకులు పందుల నారాయణ సతీమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కీర్తిశేషులు పందుల సీతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య మనోధైర్యంతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మండా రాము గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు కట్ట శ్రీనివాస్ మాజీ ఎంపీపీ రూపా బాయ్ ఎద్దు లక్ష్మయ్య జాటోత్ రమేష్ కోల కుమార్ గౌడ్ తదితరు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## ఋణమాఫి కాని రైతులకు వెంటనే ఆంక్షలు లేకుండా ఋణమాఫి చేయాలి

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం :** రుణమాఫీ కాని రైతులకు ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరంలో ప్రదర్శన నిర్వహించి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు .ఈ సందర్భంగా రాస్తారోకో ను ఉద్దేశించి పార్టీ మండల అధ్యక్షులు అన్నె సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని బ్యాంకు లలో ఋణమాపి కొరకు 5843 మంది రైతులు అర్హులుకాగా వారిలో కేవలం 3451 మంది మాత్రమే ఋణమాపి జరిగింది అని ఇంకా ఋణమాపి కానీ రైతులు 2391మంది ఉన్నారని ఇంకా 40 శాతం ఋణమాపి కావలసి ఉన్నదని ఒక మండలంలోనే ఇంతమందికి ఋణమాపి కాలేదంటే ఇకరాష్ట్రవ్యాపితంగా ఎంతమందికి ఋణమాపి కాలేదో అర్థం అవుతుందని అన్నారు. అని ఋణమాపి కానీ రైతులకు ఎప్పుడుఋణమాపి చేస్తారో అనికూడా ప్రభుత్వం స్పష్టమైన మాటచెప్పటం లేదని ఎన్నికలముందు వెంటనే వెళ్లి రెండులక్షల రుణం తెచ్చుకోండి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9కళ్ళ ఋణమాపిచేస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత మళ్ళీ ఆగస్టు 15కళ్ళ వందశాతం ఋణమాపి చేస్తామని మరోసారి రైతులను మోసాననికి గురిచేసేవిధంగా మాయమాటలతో మొసంచేసారని ఆరోపించారు మేము అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు 15వేల రూపాయలు రైతుబంధు(రైతు భరోసా )ఇస్తామనిచెప్పి ప్రజాభిప్రాయ సేకరణపేరుతో రైతుబంధును బంధు పెట్టారని ఇటు రైతుబంధురాక రైతురుణమాపికాక రైతులు నానాఅవస్థలు పడుతుంటే ముఖ్యమంత్రి మంత్రులు పొంతనలేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు ఇచినమాటప్రకారం అందరికి రెండులక్షల ఋణమాపి చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమం లోమండల కార్యదర్శి కణితి రాముడు,అధికార ప్రతినిధి జాని పాషా. సోషల్ మీడియా అధ్యక్షులు దామెర్ల శ్రీనివాసరావు,సీనియర్ నాయకుడు కొత్తూరి సీతారామారావు. నోముల రామిరెడ్డి,బొల్లి వెంకట్రావు, దన్ని అప్పారావు, పోడియం సుబ్బారావు, మడకం రామారావు,కుర్సం సోమయ్య, మోతుకూరి,శ్రీకాంత్,కటిబోయిన వెంకటేశ్వర్లు,,జంజూరి జయసింహ, జెట్టి రామకృష్ణ,గోసంగి కిరణ్,జిలకర గంగరాజు, జంగిటి రాము,కల్లూరి కామేశ్వరరావు,బొల్లి శేఖర్,కుమ్మరికుంట సూర్య అనిల్,తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:**గార్ల మండలంలోని బుద్ధారం, పుల్లూరు రెవెన్యూ పరిధిలో సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణం లో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఇప్పించాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ భాగం లోకేశ్వరావు లు కోరారు. సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు నష్టపరహారం చెల్లించాలని కోరుతూ మండల కేంద్రం లో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ నిమిత్తం వచ్చిన స్దానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యకు సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా భూ నష్ట పరిహారం కోసం సుమారుగా 100 మంది పేద,మధ్యతరగతి కి చెందిన రైతులు అటు పంటలకు దూరమై,ఇటు నష్టపరిహారం రాక అప్పుల పాలౌతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందే విధంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిపిఎం, రైతు సంఘం నాయకులు గడ్డి పాటి రాజారావు,వి.పి వెంకటేశ్వర్లు, భాగం లోకేశ్వరావు,సింగం వెంకటేశ్వర్లు,వశ్యా,రాము,రైతులు కట్టా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య...



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** బుధవారం గార్ల మండలంలో కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కోరం కనకయ్య పంపిణీ చేశారు 72 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులను ఒకటి షాది ముబారక్ చెక్కులను స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో గార్ల మండల తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో మంగమ్మ ఏపిఎం నరేందర్ కుమార్ డిప్యూటీ తాహసిల్దార్ సుధాకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మండల అధికారులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు...

## ఎటువంటి షరతులు లేకుండా రుణాలు మాఫి చేయాలి

- సిపిఎం పార్టీ అధ్వర్యంలో తహాశీల్దారు కార్యాలయం ఎదుట అందోళన..



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా రైతులకు వర్తింపచేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రెండు లక్షల రుణమాఫీని ఎలాంటి షరతులు లేకుండా వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం రైతులతో కలిసి ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ లలో భాగంగా దశల వారీగా రైతు ల రుణాలు మాఫి చేసిన ప్రభుత్వం కొన్ని షరతులు విధించడం వలన రైతు లకు రుణాల మాఫి కాకపోవడంతో రైతు లు ఇబ్బందులు పడుతున్నారని దీంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరదని చెప్పారు.రుణామాఫీలలో రెండు లక్షల రూపాయలకు పైగా రుణాలు ఉంటే ఎక్కువ ఉన్న ఎమౌంట్ బాకి కట్టాలని,కుటుంబం లో ఉన్న ముగ్గురికి లక్ష రూపాయల చొప్పున మాఫీ అయితే కనీసం ఒకరైన బాకి కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డు లు లేని వారికి రుణాలు ఇవ్వడానికి కుటుంబ సభ్యుల నిర్ధారణ కాలేదని పెండింగ్ లో పెడుతున్నారని, సహకార బ్యాంకు లో రుణాల మాఫి వెంటనే ఇస్తున్నారని, ఎస్ బిఐ,వికాస్ బ్యాంక్ లలో రుణా మాఫి ఎమౌంట్ 20-30 రోజుల సమయం పెట్టడం వలన రుణాలు సకాలంలో అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అందోళన వ్యక్తం చేశారు.అనంతరం డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహాశీల్దారు రవీందర్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డిపాటి రాజారావు, వి.వెంకటేశ్వర్లు, బి.లోకేశ్వరావు, ఎస్.వెంకటేశ్వర్లు, కె.రామకృష్ణ, యం.శాంతి కుమార్, జి.వశ్యా,ఈ.రాము, రైతులు కె.మహేశ్వరావు, చిలక నర్సయ్య తదితరులు ఉన్నారు.